# నేడే చేవెళ్లకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా రాక

## -తెలంగాణలో పాగ వేసేందుకు బిజెపి పావులు

## -ఏర్పాట్లను ముమ్మరం చేసిన బిజెపి నాయకులు



చేవెళ్ళలో బిజెపి బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలిస్తున్న మాజీ ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి చంద్రశేఖర్

**చేవెళ్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

ఈ నెల 23వ తేదిన చేవెళ్ల మండల కేంద్రంలో బిజెపి బహిరంగ సభను నిర్వహించేందుకు ఏర్పాట్లను ముమ్మరం చేసింది. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలో భారీగా జనం మోహరించేందుకు కసత్తులు చేశారు. అదివారం సాయంత్రం 5 గంటలకు చేవెళ్లలోని కెవిఆర్ గ్రౌండ్‌లో అమీత్‌షా నిర్వహించే బహిరంగ సభకు భారీగా జనం తరలించేందుకు బిజిపి నాయకులు ఏర్పాట్లను చేశారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలోని నియోజకవర్గాల్లో గ్రామాల్లోని జనంను తరలించేందుకు బిజెపి నాయకులు నిమగ్నమయ్యారు.అదివారం 3.30 గంటలకు అమీత్‌షా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని, మద్యాహ్నం 3.50 గంటలకు నోవాటెల్ హోటల్‌కు వెళ్తారు. సాయంత్రం 4 గంటల నుండి 4.30 గంటల వరకు ఆర్‌ఆర్‌ఆర్ మూవీ టీంతో సమావేశం అవుతారు. సాయంత్రం 5.15 గంటలకు అమీత్‌షా చేవెళ్ల సభకు బయలుదేరుతారు.సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు చేవెళ్లలో అమీత్‌షా బహిరంగ సభలో పాల్గొంటారు.తిరిగి రాత్రి 7.45 గంటలకు అమీత్ షా శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చెరుకుని డీల్లీకి బయలుదేరుతారు. తెలంగాణలో బిజెపి పాగవేసేందుకు అమిత్‌షాతో బహిరంగా సభను నిర్వహిస్తున్నామని బిజెపి నాయకులు స్పష్టం చేస్తున్నారు.బిజెపి బహిరంగ సభను చేవెళ్ల మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి ఎ.చంద్రశేఖర్, చేవెళ్ల నియోజకవర్గ సీనియర్ నాయకుడు విజయ్‌కుమార్‌లు ఏర్పాట్లు చేశారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి : ఎస్పీ కోటిరెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** గత కొన్ని రోజుల నుండి మన జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి జిల్లా ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు.రోడ్డు ప్రమాదా మరణాలు ఎక్కువగా ద్విచక్ర వాహన ప్రమాదాల వలన జరుగుతున్నట్లు అందులోనూ ముఖ్యంగా హెల్మెంట్ ధరించకపోవగం వలన తలకు గాయాలు తగిలి చనిపోతూ వారి కుటుంబాలకు తీరని లోటు మిగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.దీని గురించి జిల్లా ఎస్పీ ప్రత్యేక శ్రద్ధ వహించి మొత్తం జిల్లాలో ఎన్ని ద్విచక్ర వాహనాలు ఉన్నాయి.అందులో ఎంతమంది హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతన్నారు.అని ప్రతి పోలీస్ స్టేషన్ వారిగా వివరాలు సేకరించారు. ఇంటింటి సర్వే చేసి సేకరించిన సమాచారం ద్వారా జిల్లాలో సుమారు 40శాతం వరకు వాహనదారులకు హెల్మెట్ లేదని తెలిపినది.దీనిపై ఈ వారంలో అన్ని పోలీస్ స్టేషన్లలో హెల్మెట్‌పై అవగాహన కల్పించి,వచ్చే వారంలో హెల్మెట్ లేకుండా నడిపే వాహనదారులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.కావున ద్విచక్ర వాహనదారులు అందరూ హెల్మెట్ కలిగి ఉండాలని,అదేవిధంగా హెల్మెట్ కలిగి యున్న ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెంట్ ధరించి వాహనాలు నడిపి ప్రాణాలు కాపాడుకోవాలని తెలియజేశారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.



ఎం.డి.ఇబ్రహీంకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్.



ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**షాద్‌నగర్‌లో...**

**షాద్‌నగర్, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త) :** పరమ పవిత్రమైన రంజాన్ పండగను శనివారం షాద్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. దాతృత్వం, ధార్మిక చింతనలకు ప్రతీకగా నిలిచే రంజాన్ మాసాన్ని నియమ నిబంధనలతో నెలరోజుల పాటు ఉపావాసాలు చేసి నేడు అంగరంగ వైభవంగా రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. చిన్న పెద్ద అనే తేడాలు లేకుండా ప్రతి ఒక్కరు స్థానిక ఈద్గాల వద్దకు చేరుకొని ప్రార్థనలు చేసి అల్లా ఆశీస్సులు పొందారు. అనంతరం ఒకరికొకరు రంజాన్ ఈద్ ఉల్ ఫిత్రా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లీ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేయడానికి షాద్‌నగర్ పట్టణంలోని ఈద్గా వద్దకు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్‌రెడ్డి, భీష్వకిష్టయ్య, వైఎస్సార్ టీపీ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి. ఇబ్రహీం తదితర పట్టణ ప్రముఖులు తరలి వచ్చారు. అనంతరం ముస్లీం సోదరులు ప్రార్థనాలు ముగించుకున్న తరుణంలో వారికి నాయకులందరూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి ఆలింగనం చేసుకున్నారు. అంతకుముందు షాద్‌నగరన ఈద్గా వద్ద ముస్లీం మత పెద్ద ఖాజీ సయ్యద్ ఇఫ్తేఖార్ అలీ అన్వారి మాట్లాడుతూ... కరుణకు, దాతృత్వానికి, సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ రంజాన్ పండగ అని, ఇలాంటి సమయంలో సమాజంలో సమానత్వం సమైఖ్యత స్ఫూర్తి నింపేందుకు ప్రతి ముస్లీం సోదరులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ముస్లీంల వివాహాల్లో ఇకపై డీజే, టపాసులు వంటిని పూర్తిగా నిషేదించాలని, అందుకు ప్రతి ఒక్కరు సహకారించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముస్లీంల అభిప్రాయాలు సహితం సేకరించారు. ఖాజీ సయ్యద్ ఇఫ్తేఖార్ అలీ అన్వారి పిలుపు మేరకు ముస్లీం ప్రజలు సహితం అందుకు సుముఖత వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో అందరం ఈ నియమాలకు కట్టుబడి ఉందామని నిర్ణయించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పర్వదినోత్సవానం నిలుస్తుందని అన్నారు. రంజాన్ పండగ సందర్భంగా నియోజకవర్గంలోని ముస్లీం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఆయన తెలిపారు.కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రముఖులు, ముస్లీం సోదరులు అధిక సంఖ్యల్లో పాల్గొన్నారు.

**కీసరలో...**

**కీసర,ఏప్రిల్22,ప్రభాతవార్త:** రంజాన్ పండుగ పవిత్రతకు,మత సామరస్యానికి ప్రతీక అని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.శనివారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని అజిత్‌లో రంజాన్ పండుగ చేసుకున్న ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**తాండూరులో...**

**తాండూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** తాండూరులో రంజాన్ పండుగను ముస్లింలు శనివారం భక్తిశ్రద్దలతో జరుపుకొన్నారు. మతమేదైనా పరమాత్మం ఒక్కటే అనే తత్వంతో హిందూ, ముస్లింలు పరస్పరం సోదర భావంతో "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల పాటు చేపట్టిన ఉపవాస దీక్షల అనంతరం ఈద్- ఉల్-ఫితర్‌గా పిలుచుకునే రంజాన్ పండుగను ఉత్సాహంగా జరుపుకొన్నారు. పండుగను పురస్కరించుకుని పిల్లలు, పెద్దలు నూతన వస్త్రాలు ధరించారు. భక్తి శ్రద్దలతో ప్రార్థనలు చేశారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణ శివారు చెనిగెష్‌పూర్ రోడ్డు మార్గంలోని ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనలు జరిపారు. ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో ఈ ప్రార్థనలు నిర్వహించారు. సామూహిక ప్రార్థనల్లో వేలమంది ముస్లింలు ప్రార్థనలు చేశారు. దాదాపు గంటపాటు ఈద్గా మైదానంలో ఈ ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ వేడుకల్లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజు గౌడ్, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, టిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ విఠల్‌నాయక్, సిపిఐ రాష్ట్ర నాయకులు జనార్దన్‌రెడ్డి, జిల్లా కన్వీనర్ విజయలక్ష్మిపండిత్, డిసిసిబి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, టిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు నయ్యూం(అప్పు), మాజీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ రావూఫ్, సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్‌చారి, బాల్‌రెడ్డి, మాజీ డిపిసి సభ్యులు పట్లోళ్ల నర్సింలు, టిఆర్‌ఎస్వీ నాయకులు బిర్కట్ రఘు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్‌గౌడ్, మాజీ జెడ్పిటీసీ రాకేష్ మహారాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు కావలి సంతోష్, మైనార్టీ నేతలు తదితరులు పాల్గొని ముస్లింలకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనలను దృష్టిలో ఉంచుకొని పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్, రూరల్ సిఐ రాంబాబు ఆద్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేశారు. అదేవిదంగా బల్దియా ఆధికారులు కూడ భారీ ఏర్పాట్లు చేశారు. అనంతరం నేతలంతా ఈద్గాకమిటి ఇచ్చిన తేనీటివిందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటి ప్రతినిధులు, మైనార్టీ ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.



సామూహిక ప్రార్థనలు చెస్తున్న ముస్లింలు



రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



పల్లకీ సేవల నిర్వహిస్తున్న భక్తులు.

## ఘనంగా ఆంజనేయ స్వామి పల్లకి సేవ

**షాద్‌నగర్, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త) :**

షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని సోలీపూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాస్థానంలో శనివారం స్వామి వారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామి విగ్రహాన్ని ఊరేగిం పుగా నిర్వహించి ఆట పాటలతో, భక్తీ గీతాలు ఆలపిస్తూ భక్తులు పెద్ద ఎత్తున భజనలు చేశారు. అనంతరం ఆలయ ఆర్చకులు రఘుపతిరావు, ప్రమోద్, సునీల్ పంతులు ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు పట్టానికి చెందిన శ్రీ లక్ష్మీ ట్రేడర్స్ యాజమానులు ఆగీరు శేఖర్, ఆగీరు మారుతిలు పులిహోర ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అభివృద్ధి సభ్యులు శ్రీశైలంగౌడ్, కుమార్‌గౌడ్, వసంతరావు, అన్నారం రఘుగౌడ్, గడ్డమీది రమేష్‌ముదిరాజ్, సుప్ప నర్సింలు, రఘునందన్‌రెడ్డి, లక్ష్మీణ్, కిషన్‌నాయక్, నారాయణ, శ్రీనివాస్, కృష్ణయ్య, లక్ష్మీకాంత్‌రెడ్డి, కృష్ణాచారి, శంకర్‌గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, వీఆర్వో బచ్చన్న, సత్తయ్య, శ్రీనివాస్, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు, యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఎం చేసింది : మంత్రి సబితారెడ్డి



చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేరులతో మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

**చేవెళ్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఎం చేసిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి ప్రశ్నించారు.శనివారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాల కాలంలో తెలంగాణకు ఎం అభివృద్ధి చేశారని బహిరంగ సభలు పెడుతున్నారన్నారు. కాళ్వేరానికి జాతీయ హోదా ఇవ్వలేదని, పాలమూరు రంగారెడ్డి మోకాలు అడ్డు వెసినందుకు సభలు పెడుతున్నారా అని ప్రశ్నించారు.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 9 ఏళ్ల గడిచిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు విభజన హమిలలల్లో ఏ ఒక్కరటి కూడ అమలు చేయాలేదన్నారు. తెలంగాణను అబివృద్ధి చేయాలని ఏ నాడు కూడ బిజెపి నాయకులు ఏ రోజు కూడ ఎక్కడ ప్రకటించడంలేదన్నారు. రాష్ట్రంలో సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు.బిజెపి నాయకులు తెలంగాణలో సభలు పెట్టినప్పుడల్లా సిఎం కెసిఆర్‌ను విమర్శించడం తప్ప తెలంగాణకు చేసిందేమిలేదన్నారు.చేవెళ్లకు వస్తున్న అమిత్ షా పాలమూరు రంగారెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టులకి జాతీయ హోదాలు ఇస్తున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు.చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏ వర్గానికి కూడా న్యాయం లేదన్నారు.తెలంగాణలో సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న రైతు బందు పథకాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కాపీ కొట్టి దేశవ్యాప్తంగా పిఎం కిసాన్ పేరుతో రైతులకు 2000 అందిస్తున్నారన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలలో కలెక్టరేట్ భవనాలకు రూ.60 కోట్లు ఖర్చు చేసిన నూతన భవనాలు నిర్మించిన ఘనత సిఎం కేసిఆర్‌కి దక్కుతుందన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాలన్ని అబివృద్ధి పథకంలో ముందుకు సాగుతుందన్నారు. జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో అనేక గ్రామ పంచాయతీలకు ఉత్తమ అవార్డులను కేంద్ర ప్రభుత్వమే అందజేసిందన్నారు. చేవెళ్లలో బిజెపి సభలో కాలేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇస్తామని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, వైస్ ఎంపిపి శివప్రసాద్, మండల పార్టీ అద్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, ఉరెళ్ల సర్పంచ్ జాంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేద్దాం

### - బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్



వాల్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న బీజేపీ నాయకులు.

**షాద్‌నగర్, ఏప్రిల్ 22, (ప్రభాతవార్త) :**

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీతో నిరుద్యోగుల జీవితాలతో చలగాటం ఆడుతున్న బీఆర్‌ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పే విధంగా ఈనెల 25న ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో జరిగే నిరుద్యోగ మిలియన్ మార్చ్‌కు అధిక సంఖ్యలో బీజేపీ నాయకులు, నిరుద్యోగులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం షాద్‌నగర్ పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో షాద్‌నగర్, కల్వకుర్తి నియోజకవర్గాల ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ బీఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వం చేతగాని తనంతో టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రాలు లీకేజీ అయ్యాయని, లీకేజీకి నిరసనగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 25న ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో భారీ నిరుద్యోగ మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. ఈ పేపర్ లీకేజీ వ్యవహారంలో బీఆర్‌ఎస్ పార్టీ పెద్దల హస్తం ఉందని, సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని, మంత్రి కేటీఆర్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. సుమారు 30 లక్షల నిరుద్యోగుల జీవితాలో చలగాటం ఆడుతున్నారని ఆయన మండి పడ్డారు. ప్రతి నిరుద్యోగికి రూ.1లక్ష రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. నీళ్లు, నియమాకాలు, నిధులు ఆకాంక్షతో ఎందరో యువకులు బలిదానాలకు పాల్పడితే నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ తన కుటుంబం గద్దెనెక్కి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఎందరో నిరుద్యోగుల జీవితాలను అగం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే విధంగా ఈ మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని, ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు తగిన బుద్ధి చెపుతారని ఆయన హెచ్చరించారు. అనంతరం 25న జరిగే నిరుద్యోగ మిలియన్ మార్చ్ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు ఆకుల విజయ, షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి, దేపల్లి ఆశోక్‌గౌడ్, వెంకటేశ్వర్‌రెడ్డి, విజయ్‌కుమార్, అందెబాబయ్య, మిథున్‌రెడ్డి, నర్సింహ్మాగౌడ్, వెంకటేష్‌గుప్త, కృష్ణారెడ్డి, మనోహార్‌రెడ్డి, వంశీకృష్ణ, ఇస్నాథ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ బైక్ షోరూంలో అగ్నిప్రమాదం

### -16 బైకులు దగ్ధం



**శంషాబాద్ ఏప్రిల్22,ప్రభాతవార్త :**

శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ఉట్‌పల్లి సదరన్ వెంచర్‌లో ఉన్న కార్తికేయ ఎలక్ట్రికల్ మొబైల్స్ లో శనివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది.షో రూమ్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అందులో ఉన్న వాహనాలకు నిప్పు అంటుకున్నది.షో రూమ్‌లో ఉన్న 16 ద్విచక్ర వాహనాలు అగ్నికి ఆహుతి అయ్యాయి.గమనించిన స్థానికులు వెంటనే మంటలు ఆర్పడానికి ప్రయత్నించినప్పటికి వాహనాలు అప్పటికే దగ్ధమయ్యాయి.



## అధికారులు లేని 'అధికారిక' కార్యక్రమం

### -అధికారులకు,సర్పంచులకు సమాచారం ఇవ్వని వైనం
### -రూ.1 కోటి నిధుల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పైలెట్ శంకుస్థాపన

**యాలాల ఏప్రిల్ 22,ప్రభాతవార్త:** యాలాల మండలంలో అధికారిక కార్యక్రమాలు అనధికారికంగా కొనసాగుతున్నాయి.నాయకుల తొందరపాటుతో ప్రోటోకాల్ వ్యవస్థకు మంగళం పాడుతున్నారు.కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం అధికారికంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలు ఆదరాబాదరాగా నిర్వహించాల్సి నదుస్థితి నెలకొంది.గ్రామ పంచాయతీల్లో కోట్ల రూపాయాల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను స్థానిక సర్పంచులకు గాని,అధికార యంత్రాంగానికి సమాచారం ఇవ్వకుండానే శంకుస్థాపన చేయడం విమర్శలకు దారి తీస్తోంది.ఎమ్మెల్యే తప్ప శిలా పలకంపై పేర్లున్న ఏ ఒక్క అథితులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కాకపోవడం కొసమెరుపు.ఇంత మాత్రానికి శిలాపలకంపై అథితులు పేర్లెందుకనే ప్రశ్న తలెత్తుతోంది.ఈ వ్యవహారంలో కొంత మంది నాయకలు ఎమ్మెల్యేను పక్కదోవ పట్టిస్తూ ప్రోటోకాల్ వ్యవస్థను తుంగలో తొక్కడం విశేషం.యాలాల మండలంలోని రాస్నం, యాలాల గ్రామాల్లో ముస్లీం మైనార్టీల కమ్యూనిటీ హాల్ ల,స్మశాన వాటికల ప్రహారీ గోడల నిర్మాణానికి గాను ప్రభుత్వం సుమారు రూ.1.కోటి నిధులు మంజూరు చేసింది.ఎస్‌డిఎఫ్ నిధులతో చేపట్టే ఈ పనులను శనివారం తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చేతుల మీదుగా శంకు స్థాపన కార్యక్రమం చేపట్టారు. అధికారికంగా నిర్వహించాల్సిన కార్యక్రమాన్ని అనధికారికంగా జరిపారు.ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్,ఎంపిడిఒ,ఎమ్మార్వో తదితర శాఖల అధికార యంత్రాంగం హాజరు కావల్సి ఉండగా ఏ ఒక్కరూ హాజరు కాలేదు.గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల కార్యక్రమానికి కనీసం గ్రామ మొదటి పౌరులు సర్పంచులు కూడా హాజరు కాకపోవడం విమర్శలకు దారి తీస్తోంది.నాయకుల అవగాహాన లోపం,తొందరపాటు చర్యలతో ప్రోటోకాల్ వ్యవస్థకు నీళ్లొదిలారు.సెలవు దినాల్లో కాకుండా పనిదినాల్లో నిర్వహించాల్సిన ఇంతమంచి కార్యక్రమం అథితులతో పాటు కనీసం గ్రామ సర్పంచులకు కూడా సమాచారం ఇవ్వకుండా ఆదరాబాదరాగా నిర్వహించడం నాయకుల అవగాహాన లోపాన్ని శంకిస్తోంది.యాలాల,రాస్నం గ్రామల్లో ఎమ్మెల్యే ప్రోగ్రాం ఉన్నట్లు మండలం నుంచి కనీసం సర్క్యులర్ కూడా జరీ చేయలేదు.శంకుస్థాపన కోసం వేసిన శిలాపలకంపై అథితుల,ముఖ్యఅథితుల పేర్లు ఉన్నా వారికి కూడా సమాచారం ఇవ్వకుండానే కార్యక్రమం నిర్వహించడం కొసమెరు.ఇదే విషయమై అధికారులను వివరణ కోరగా ఎమ్మెల్యే పర్యటన కార్యక్రమం ఉన్నట్లు తమకు ఎలాంటి సమాచారం లేదని వివరణ ఇచ్చారు.



మైనార్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**మైనార్టీల అభివృద్ధి,సంక్షేమానికి పెద్దపీట :ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి-**

తెలంగాణ సర్కార్‌లో మైనార్టీల అభివృద్ధి,సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం యాలాల మడంలంలోని యాలాల,రాస్నం గ్రామాల్లో సుమారు రూ.1 కోటి ఎస్‌డిఎఫ్ నిధులతో మైనార్టీ కమ్యూనిటీ హాల్,స్మశాన వాటిక,ఈద్గాల కంపౌండ్ వాల్‌ల నిర్మానానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. అనంతరం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో పైలెట్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ హాయంలో మైనార్టీల సంక్షేమ ధ్యేయంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ సర్కార్ మైనార్టీల అభివృద్ధికి భారిగా నిధులు విడుదల చేయడం హర్షనీయమన్నారు. గ్రామాల్లో మైనార్టీల సమస్యల పరిష్కారానికి ముందుంటానని హామీ ఇచ్చారు. మిగిలిన సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తానని పైలెట్‌భరోసా ఇచ్చారు.రానున్న ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు.నియోజకవర్గంలోని ముస్లీం మైనార్టీ సోదరులందరికీ ఆయన రంజాన్‌పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాలాల ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్‌గుప్తా,మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి,మండల బిఆర్‌ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు దేవనూర్ ప్రవీణ్‌కుమార్,కోఅప్షన్ సభ్యుల సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్‌బాబా, వైస్ ఎంపిపి రమేష్,నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి ,దేవనూర్ మంత్రి వెంకటయ్య,జిలానీ,మైను,తిమ్మాయిపల్లి క్రిష్ణ,దౌలాపూర్ వడ్డె రాములు,రాస్నం జనార్ధన్‌రెడ్డి, చౌదరి మల్‌రెడ్డి,కోటం రాంచందర్‌రెడ్డి,సాయిలు,బుక్క సమద్,షేక్ అబ్దుల్లా,గాజుల రశీద్,ఆయా గ్రామాల మైనార్టీ నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవాలి: మల్లేశ




ఏయూలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఏయూ సీటిఓ డాక్టర్ చెన్నకేశ్ మల్లేశ అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో శనివారం ఎర్త్‌డే సందర్భంగా ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. పోస్టర్ తయారీ ప్రదర్శన, భూరక్షణ ర్యాలీ, సదస్సు శుభ్రపరచడం, ప్లాస్టిక్ వాడకాన్ని నివారించడంపై 50 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు ఏయూ ఆవరణలో అవగాహన ర్యాలీ జరిపారు. రోజురోజుకు పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు అందరూ మొక్కలు నాటి పెంచాలని పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు కృషి చేయాలని మల్లేశ పేర్కొన్నారు.

## నేటి నుంచి హాత్‌సే హాత్‌జోడో యాత్ర

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ఆదివారం నుంచి ఘట్‌కేసర్ మండలంలో హాత్‌సేహాత్‌జోడోయాత్ర నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్ తెలిపారు. ఏఐసీసీ పిలుపుతో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న యాత్ర ప్రారంభించడానికి పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు విచ్చేస్తున్నారని తెలిపారు. ఎదులాబాద్‌లోని రంగమన్నార్‌నాయకస్వామి దేవస్థానంలో ఆదివారం ఉదయం 7 గంటలకు నాయకులు ప్రత్యేక పూజలు చేసి యాత్రను ప్రారంభిస్తారని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక స ంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఆదివారం ఎదులాబాద్, మాదారం, మర్రిపల్లిగూడ, ఈనెల 24న అవుషాపూర్, అంకుశాపూర్, 25న వెంకటాపూర్, కొర్రెముల, 26న ఘణాపూర్, కాచవానిసింగారం, 27న చౌదరిగూడ, ప్రతాపసింగారం గ్రామాల్లో యాత్ర జరుగుతుందని తెలిపారు.

## ద్విచక్రవాహనం అదుపు తప్పి వ్యక్తి మృతి

**మొయినాబాద్, ఏప్రీల్ 22, ప్రభాతవార్త :** ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో క్రిందపడి ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, శ్రీనివాస్, తండ్రి దేవయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు జయకార్, (50) తండ్రి పాపయ్య, వృత్తి చిల్కూర్ రెవెన్యూలోగల గ్లోబల్ కళశాలలో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తు జీవనం సాగిస్తున్నాడు, శనివారం ఉదయం 9:30 గంటలకు తన ఉద్యోగ విధులు నిర్వహించుకోని తన యొక్క స్కూటి నెంబర్ టిఎస్ 07ఎఫ్.వి8074 గల వాహనం పై వెళ్తుండగా మార్గమధ్యలో ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా తన స్కూటీ అదుపు తప్పి, క్రిందపడిపోయినాడు, అక్కడి నుండి అతనిని భాస్కర ఆసుపత్రికి తరలించారు, అక్కడ డాక్టర్లు పరిశీలించి చనిపోయినాడని నిర్ధారించారు, ఈ మేరకు పోలీసులు శ్రీనివాస్, తండ్రి దేవయ్య, ఇచ్చిన పిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

## వజ్రోత్సవాలు తీపి జ్ఞాపకాలుగా మిగిలిపోవాలి

**-వజ్రోత్సవాల కమిటి సభ్యులు, అడ్వకేట్ రత్నాకర్**

**హుస్నాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేటి(ఆదివారం) నుండి 1వ తేదీ వరకు నిర్వహించనున్న వజ్రోత్సవ వేడుకలు తీపి జ్ఞాపకాలుగా మిగిలిపోవాలని వజ్రోత్సవాల కమిటి సభ్యులు, అడ్వకేట్ ర రత్నాకర్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలను సందర్శించిన ఆయన మాట్లాడుతూ ఈ వజ్రోత్సవాల్లో భాగంగా పాఠశాలలో పూర్వ విద్యార్థుల సహాయంతో ప్రత్యేక పైలాన్‌ను నిర్మించామని, 1947లో ప్రారంభమైన ఈ పాఠశాలలో అప్పటి నుండి 2022 వరకు 25వేలకు పైగా విద్యార్థులు విద్యనభ్యసించి ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారన్నారు. తాము ఏర్పాటు చేసుకున్న కమిటి ఆధ్వర్యంలో నేడు ఆదివారం నుండి ఏడు రోజుల పాటు సప్తహ అనే నినాదంతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తునామని, ఈ సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను నేడు విద్యాశాఖ మంత్రి సతితా ఇంద్రారెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. నిర్వహించనున్న వజ్రోత్సవాల్లో న్యాయవాదులు, మహిళలు, క్రీడాకారులు, కవులు, కళాకారులు, రచయితలు, మేదావులకు సంబందించి ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి అందరిని భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. అదేవిధంగా ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు హాజరవుతారన్నారు. పూర్వ విద్యార్థులు, విద్యార్థిని, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సిద్దిపేట సిగలో మరో మణిహారం శిల్పారామం

**దసరా నాటికి అందుబాటులోకి తేస్తాం : మంత్రి హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట సిగలో మరో మణిహారం శిల్పారామం అని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కోమటిచెరువు ఆవరణలో రూ.25 కోట్లతో నిర్మించ తలపెట్టిన శిల్పారామంకు మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ సిద్దిపేటకు విమానం, సముద్రం రెండే లేవని త్వరలోనే కోమటిచెరువు వద్ద ఆర్టిఫిషియల్ బీచ్ ఏర్పాటు చేస్తామన్నారు. రంగనాయకసాగర్ గుట్ట ఒక డెస్టినేషన్ సెంటర్‌గా మారబోతుందని త్వరలోనే అందుబాటులోకి వస్తుందన్నారు. అన్ని హ ంగులతో శిల్పారామం నిర్మించడం జరుగుతుందన్నారు. నిర్మించడం గొప్ప కాదు నిలుపుకోవడం గొప్ప అన్నారు. కోమటి చెరువు చుట్టూ ఒక అద్భుతమైన ప్రపంచాన్ని నిర్మిస్తున్నామన్నారు. దసరానాటికి శిల్పారామం నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటమన్నారు. శిల్పారామం నిర్మాణానికి భూమిని అందించిన సత్యనారాయణరెడ్డి, రాజిరెడ్డిలకు మంత్రి కృతజ ్ఞతలు తెలిపారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ సిద్దిపేట పట్టణం తెలంగాణకు ఒక రోల్ మాడల్ పట్టణం అన్నారు. త్వరలోనే కోమటిచెరువు మంచి పర్యాటక ప్రాంతంగా మారబోతుందన్నారు. మంత్రి హరీష్‌రావును చూసి నేర్చుకోవాలంటే అతనో పుస్తకం అన్నారు. హరీష్ రావు వారియర్-యుద్ద సమయ నాయకుడని అతని నుంచి మేం ఎప్పటికీ నేర్చుకుంటూనే ఉంటామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

### కస్టమర్ల అవసరాల కోసం కొత్త ఆవిష్కరణలు

శామీర్‌పేట ఏప్రిల్22, ప్రభాతవార్త : ప్రముక ఎయిర్ కంప్రెసర్ తయారీదారుల్లో ఒకటైన ఈఎల్జిఐ హన్నోవర్ మెస్సేలో దాని ఆయిల్ రహిత ఆయిల్ లూబ్రికేటెడ్ కంప్రెషర్‌ల పోర్ట్ పోలియో ఉపకరణాలను యూరోపియన్ కస్టమర్ల అవసరాలను తీర్చడానికి తక్కువ ఖర్చుతో కంప్రెస్డ్ ఎయిర్ సొలూ ష్యన్‌ను ఆవిష్కరించింది. ఈఎల్జీఐ ఎక్విప్‌మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ జైరామ్ వరదరాజ్ మాట్లాడుతూ...హన్నోవర్ మెస్సే లో ప్రదర్శించబడుతున్న తమ పోర్టఫోలియో శక్తి సామర్థంలో దశల మార్పు కోసం కస్టమర్ల అవసరాల ప్రతిస్పందించడంలో ప్రముఖ పాత్ర పోషించాలనే తమ నిబద్ధతను ప్రనరుద్ఘాటిస్తుందన్నారు.

### 25న సద్గురు శంకరాచార్యుల, సమతామూర్తి రామానుజుల

**మెదక్ అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:** ఈ నెల 25వ తేదీన మంగళవారం సాయంత్రం 5 గంటలకు అన్ని కుల సంఘాలను కలుపుకొని మెదక్ పట్టణంలోని అయ్యప్ప దేవాలయం నుండి జేఎన్ రోడ్డు మీదుగా కోదండ రామాలయం వరకు మొట్టమొదటి సారిగా జగద్గురు శంకరాచార్యుల, సమతామూర్తి రామానుజుల జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని శోభాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడానికి మెదక్ డివిజన్ బ్రాహ్మణ సంఘం, పట్టణ బ్రాహ్మణ సంఘం నిర్ణయించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి మహత్తర కార్యక్రమంలో పాల్గొని శంకరాచార్యులు, రామనుజుల కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆది శంకరాచార్యులు వేదాలను సక్రమమైన మార్గంలో, హిందూ మతం గొప్పతనాన్ని అందిరకీ చాటి చెప్పారన్నారు. సమతామూర్తి రామానుజులు అష్టాక్షారి మంత్రం గురువు వద్ద నేర్చుకొని ఆయన ప్రతిఒక్కరికీ గుడిపై అష్టాక్షరి మంత్రం లిఖించబడి దళితులు, బడుగు, బలహీన వర్గాలకు కూడా అష్టాక్షరీ మంత్రం గొప్పతనాన్ని తెలియజేశారన్నారు. కార్యక్రమం విజయవంతం కావడానికి వివిధ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ శోభాయాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో డివిజన్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు లింగమూర్తి శర్మ, కార్యదర్శి వైద్య శ్రీనివాస్ శర్మ, ద్రశేఖర్ శర్మ, మధుసూదనాచారి, శ్రీనివాస్ శర్మ, ప్రసాద్ శర్మ తదితరులు ఉన్నారు.



షహనాజ్ సమీర్ ఇచ్చిన విందులో పాల్గొన్న కౌన్సిలర్లు



దామరకుంటలో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు



దుద్దెడ ఈద్గా వద్ద నమాజ్ చేస్తున్న ముస్లింలు



చాట్లపల్లిలో ఈద్గా వద్ద ముస్లింలు

# గ్రామ గ్రామాన ఘనంగా రంజాన్ వేడుకలు

**గజ్వేల్, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** శనివారం ఈద్ ఉల్ ఫితర్‌ను జరుపుకున్న ముస్లింలకు అల్లా రక్షణ, కరుణ ఎల్లప్పుడూ ఉండాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం రంజాన్ పర్వదినం సందర్భంగా మజీదులలో ముస్లీంలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఉపవాస దీక్షలు విడిచారు. ఈ సందర్భంగా వారు ముస్లింలను ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తంజుముల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు యూసుఫొద్దీన్‌తో పాటు స్థానిక కౌన్సిలర్లు అత్తెల్లి శ్రీనివాస్, శీర్ల శ్యామల మల్లేశం, బొగ్గుల చందు, గోపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, పట్టణ యూత్ అధ్యక్షుడు గడియారం స్వామిచారి, బిఆర్ఎస్ నాయకులు గుంటుకు రాజు, 10వ వార్డు కౌన్సిలర్ రహీం తదితరులు పాల్గొన్నారు.

**గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో...**

**గజ్వేల్, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో కౌన్సిలర్ షహనాజ్ సమీర్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంజాన్ సందర్భంగా శనివారం ప్రజలకు, ప్రముఖులకు విందు ఏర్పాటుచేసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు అత్తెల్లి శ్రీనివాస్, శీర్ల శ్యామలమల్లేశం, ఏఎంసి డైరెక్టర్ ప్రవీణ్, బిఆర్ఎస్ యూత్‌వింగ్ నాయకుడు కన్నాయాదవ్ పాల్గొన్నారు.

**చిన్నకోడూరు మండలంలో...**

**చిన్నకోడూరు/మిర్‌దొడ్డి/నంగునూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిన్నకోడూరు, గోనెపల్లి, ఇబ్రహీం నగర్, పెద్దకోడూరు తదితర గ్రామాంలో శనివారం రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని ఈద్గాలు, మసీదులను అందంగా అలంకరించి నూతన వస్త్రాలు ధరంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినిఒకరు అలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల పరిధిలోని అయా గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు మసీదుల వద్ద ముస్లింలకు ర ంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**మిర్‌దొడ్డి మండలంలో...**

రంజాన్ పండగను ముస్లింలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని లక్ష్మినగర్, మిర్‌దొడ్డి, కొండాపూర్, అందె, అల్వాల, చెప్యాల, మల్లుపల్లి, జంగపల్లి, వీరారెడ్డిపల్లి, ఖాజీపూర్, మోతె, కాసులాబాద్ గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పండగ సందర్భంగా ఈద్గాలు, మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలుచేసి ఆనందంగా జరుపుకున్నారు. ఒకరికొకరు అలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**నంగునూరు మండలంలో...**

రంజాన్ పండగ సందర్భంగా మండల పరిధిలోని పాలమాకులు, రాజగోపాల్‌పేట, నంగునూరు, అక్కెన్నపల్లి, వెల్కటూర్, తదితర గ్రామాల్లో శనివారం ముస్లింలు కొత్త బట్టలు ధరించి ఉదయం ఈద్గాల వద్ద ప్రార్థనలు జరిపారు. ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గాలు, మసీదులను రంగు, రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు ఆయాగ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియ జేశారు.

**మర్కుక్ మండలంలో...**

**మర్కుక్, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** రంజాన్ పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా ముస్లీంలు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని దామరకుంటలో ముస్లీంలు ఉదయమే నూతన దుస్తులు ధరించి ఈద్గా వద్దకు ర్యాలీగా వెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ పండుగ సందర్భంగా మజీద్ కమిటీ సదర్‌గా రసూల్‌సాబ్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదార్, యాసిన్, హుస్సేన్, లతీఫ్, ఖలీల్, ఖాదర్, రఫిక్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

**కొండపాక మండలంలో...**

**కొండపాక, ఏప్రిల్ 22, ప్రభాతవార్త** ముస్లింలు శనివారం రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లోని కుకునూరుపల్లి, మంగోల్, దుద్దెడ, కొండపాక, తిప్పారం, మర్పడ్గ, సిర్సన గండ్ల, తిమ్మారెడ్డిపల్లి, మాత్‌పల్లి, లకుడారంతోపాటు అన్నిగ్రామాల్లో ఉదయమే చిన్న, పెద్దతేడాలు లేకుండా కొత్త బట్టలు ధరించి ఈద్గాలు, మజీద్‌లవద్ద నమాజ్‌లు చేశారు. అనంతరం ఒకరికొకరు అలింగనంచేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



గజ్వేల్ పట్టణంలో ముస్లింలతో వంటేరు ప్రతాప్‌రెడ్డి

**జగదేవ్‌పూర్ మండలంలో...**

**జగదేవ్‌పూర్, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండలకేంద్రంతో పాటు చాట్లపల్లి, చిన్నకిష్టాపూర్, ఇటిక్యాల, వట్టిపల్లి తదితర గ్రామాల్లో శనివారం ముస్లీంలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ పర్వదినంను పురస్కరించుకొని ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్ మాట్లాడుతూ రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, ఈ మాసంలో ముస్లీంలు కఠిన ఉపవాస దీక్షలను ఆచరిస్తారని తెలిపారు. ఈ వేడుకల్లో ముస్లీంలు అబ్దుల్ నబీ, చాట్లపల్లి ఉపసర్పంచ్ సయ్యద్ అజాం, ఖాజీం, అబ్జల్ హుస్సేన్, అబ్జల్‌ఖాన్, సులేమాన్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.





వేరు-కుళ్లు సోకి నాశనం అవుతున్న హెర్బల్ ఇండియన్ డాక్టర్ (వేపచెట్టు)

## యాంటీ బాక్టీరియల్ వేపకు 'వేరు-కుళ్లు' వ్యాధి

**-డాక్టర్ పోతురాజు రాజు**

**హుస్నాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** అన్ని ప్రాంతాల్లోని ప్రజానీకానికి చల్లని నీడను ఇస్తూ ఆరోగ్యాన్ని ఇచ్చే యాంటీబాక్టీరియల్ వేప చెట్టుకు ఇటీవల వేరు-కుళ్ళు (డై బ్యాక్)వ్యాధి సోకి వడలితోతుందని డాక్టర్ పోతురాజు రాజు వివరించారు. ఈ విషయంపై ఆయన శనివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ వేపచెట్టు మీలీయేషీ కుటుంబానికి చెందిన మొక్క అని దీనికి శాస్త్రీయ నామముగా అజాడిఇండికా అనే నామకరన: ఉందని చెప్పారు. యాంటీ బాక్టీరియల్‌గా ఉపయోగపడే వేపను సంరక్షించుకునేందుకు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తమై స్వచ్ఛంధసేవాసంస్థలతో కలిసి పర్యావరణ ప్రేమికులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. ఈ వ్యాధి నివారణకు ప్రధానంగా ఎనిమిది లీటర్ల నీటిలో ఒక గ్రాము బావిస్టిక రసాయనం కలిపి వ్యాధి సోకిన చెట్లపై స్ప్రే చేస్తే తెగులు తగ్గిపోయే అవకాశముందని డాక్టర్ పోతురాజు రాజు ఈ విషయాన్ని శాస్త్రవేత్తలు సైతం స్పష్టం చేస్తున్నట్లు చెపుతున్నారు. ఈ మధ్యకాలంలో విరివిగా వేరు-కుళ్ళు సోకిందని ఇది ప్రధ్యానంగా ఫోమోస్పిన్‌అడాజిరెక్ట అనే శిలింద్రంవల్ల సంభవిస్తుందని శాస్త్రవేత్తలు ఇటీవల గుర్తించారని వివరించారు. దీని ప్రభావం వల్ల పత్రాలు కొమ్మలు పుష్పాలు వడలిపోయి క్రమంగా మొక్క చనిపోవడం జరుగుతుందని చెప్పున్నారు. హెర్బల్ ఇండియన్ డాక్టర్‌గా పేర్కొంటున్న వేపచెట్టును సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పోతురాజు రాజు అంటున్నారు.

## నేడు హైదరాబాద్‌కు డీలక్స్ బస్సు ప్రారంభం

**జహీరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ఈ నెల 23వ తారీఖున జహీరాబాద్ ఆర్టీసి డిపో నుంచి హైద్రాబాద్‌కు టూ స్టాప్ డీలక్స్ బస్సును ప్రారంభించనున్నట్లు డిపో మేనేజర్ రజిని కృష్ణ పేర్కొన్నారు. ఉదయం 9 గంటలకు జహీరాబాద్ డిపోలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బస్సును జండా ఊపి ప్రారంబిస్తారన్నారు. నిత్యం ఉదయం 6.30 గంటలకు బయలుదేరి కర్ణాటకలోని బీదర్ పట్టణానికి చేరుకుని తిరిగి జహీరాబాద్ మీదుగా హైద్రాబాద్ మహాత్మా గాంధీ బస్టాండ్‌కు చేరుకుంటుందన్నారు. ప్రతి నిత్యం 3 ట్రిప్పులు నడుస్తాయన్నారు. రెండు స్టాపుల్లో మాత్రమే బస్సు ఆగుతుందని, అతితక్కువ సమయంలో బస్సులో ప్రయాణీకులు హైద్రాబాద్ చేరుకుని తమ పనులను ముగించుకుని స్వగ్రామాలకు చేరుకోవచ్చని, ప్రయాణీకులు బస్సును సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ రజిని క్రిష్ణ వివరించారు.

## దుర్గా మాత ఆలయంలో పూజలు

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** మెదక్ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు త్వరగా కోలుకోని అయురారోగ్యాలతో ఉండాలని మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ సభ్యులు శనివారం మండల పరిధి కొర్విపల్లిలోని దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొన్ని రోజుల క్రితం హనుమంతరావు భాగ్యనగరంలోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో మోకాలి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. మైనంపల్లి స్వంత గ్రామం కొర్విపల్లి గ్రామంలో సొంత ఖర్చులతో దుర్గామాత ఆలయాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్, మేడి గణేష్, శివ, విశాల్ తదితరులున్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా : మోహన్‌రెడ్డి

**తొగుట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కాన్గల్ గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మరుపల్లి శ్రీనివాస్‌గౌడ్ ప్రమాదవశాత్తు మరణించడంతో విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చిన తాను అండగా ఉంటానని తెలిపారు. అలాగే బాధిత కుటుంబాన్ని సోలిపేట సుజాత రామలింగారెడ్డి పరామర్శించారు. వారి వెంట పార్టీ నాయకులు సర్పంచ్ ప్రేమల లక్ష్మారెడ్డి, కనకయ్య, నాగిరెడ్డి, కనకయ్య, హనుమంత్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, చంద్రారెడ్డి, శ్రీనివాసచారి, స్వామి, మురళి, ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

## పేద వధువు వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

**గజ్వేల్, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** పేద అమ్మాయి వివాహానికి ప్రజ్ఞాపూర్‌కు చెందిన 3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య పుస్తెమెట్టెల గురించి రూ.8వేల ఆర్థిక సహాయం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మర్కంటి వరలక్ష్మి కనకయ్య మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్‌కు చెందిన మంగలి నాగులు, మల్లవ్వ కూతురు నాగరాణి వివాహం ఉన్నందున లక్ష్మి ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ 3వ వార్డు అధ్యక్షుడు శ్రీరాం మల్లేశం, ఉపాధ్యక్షుడు కదుల్ల ఎల్లేశం, సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి గుండు మల్లేశం, డాక్టర్ గుజ్జెటి రాజు, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు కదుల్ల దేవేందర్, చంద్రశేఖర్, బండ్ల బాల్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు తోడ్పాటు

**-ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్**

**మర్కుక్, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** సిఎం సహాయనిధి పేదలకు ఎంతో తోడ్పాటునిస్తుందని ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు రాజమైన కృష్ణ యాదవ్ పేర్కొన్నారు. శనివారం దామరకుంట గ్రామానికి చెందిన రాజబోయిన నాగమల్లుకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.57వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయాదవ్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పేదల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గాయత్రిబాల్‌నర్సయ్య, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బి.మహేష్‌యాదవ్, ఉపసర్పంచ్ అంజయ్య, నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**కొండపాక, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామానికి చెందిన రుద్రరాం లింగవ్వ ఆనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు కోరే సంతోష్ కుమార్, ఈసాల నవీన్, మహేందర్‌రెడ్డి, కోరే భూషణంతో పాటు మరి కొంత మంది శనివారం రూ॥ 5 వేలు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో నవీన్‌గౌడ్, వంశీ, నవీన్, కర్ణాకర్, ప్రసాద్, సాయి, చింటూ, కనకరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలను అదుకోవడంలోనే నిజమైన తృప్తి ఉంటుందన్నారు.

## పిడుగు పాటుకు రెండె గేదెలు మృతి

**నర్సాపూర్ రూరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి పిడుగుపాటుకు గురై రెండు గేదెలు మృతి చెందాయి. పాల రాములుకు చెందిన రెండు గేదెలను చింతచెట్టుకు కట్టేసి ఉంచడం వల్ల శుక్రవారం రాత్రి కురిసిన ఈదురు గాలులతో కూడిన వర్షానికి పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందాయి. గేదెలు మృతి చెందడం వల్ల బాధితుడికి ఎంతగానో నష్టం వాటిల్లిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. పిడుగుపడి రెండు గేదెలు మృతి చెందినందున తనకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని అందించాలని బాధితుడు రాములు కోరారు.

## ఘట్‌కేసర్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

**-ప్రజాప్రతినిధుల శుభాకాంక్షలు**



ఘట్‌కేసర్ శివారెడ్డిగూడ మారుతీనగర్‌లోని ఈద్గాలో ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో శనివారం రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. గత నెల రోజులుగా ముస్లీం సోదరులు భక్తి, శ్రద్దలతో కఠోర ఉపవాసదీక్షలు నిర్వహిస్తూ శనివారం ముగించారు. ఘట్‌కేసర్, బాలాజీనగర్, గాంధీనగర్, ఎన్ఎఫ్‌సీనగర్, కొండాపూర్, ఎదులాబాద్, చౌదరిగూడ, వెంకటాద్రిటౌన్‌షిప్, మక్తా, సాదత్‌ఆలీగూడ, ఓయూకాలనీ, జోడిమెట్ల, మర్రిపల్లిగూడ తదితర గ్రామాల్లో ఈదుల్‌ఫీతర్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే ఈద్గాలు, మస్జీదులలో పెద్దసంఖ్యలో సాముహిక ప్రార్దణలు నిర్వహించారు. మతపెద్దలు రంజాన్ ప్రాముఖ్యతను వివరించారు. మార్కెట్‌లో గత నెలరోజులుగా రంజాన్ కొనుగోళ్లతో మార్కెట్ రద్దీగా మారింది. ఘట్‌కేసర్ మున్సిపల్ శివారెడ్డిగూడ మారుతీనగర్‌లోని ఈద్గాలో ముసీ ్లం సోదరులు పెద్ద సంఖ్యలో చేరుకొని సాముహిక ప్రార్దణలు చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ నుంచి తగిన ఏర్పాట్లు చేయగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏఐసీఐఎఫ్ ఆధ్వర్యంలో ఈద్గాకు వచ్చిన వారికి త్రాగునీరు సరఫరా చేశారు. ఈద్గా వద్ద ప్రార్దణల అనంతరం ప్రజాప్రతినిధులు, నాయకులు వచ్చి ముస్లీం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు రమాదేవి, అంజనేయులు, జహంగీర్, నర్సింగ్‌రావు, కోఆప్షన్ సభ్యులు శౌకత్‌మియా, మస్జీదుకమిటీ అధ్యక్షులు అబ్దుల్‌అజీజ్, మైనారిటీ అధ్యక్షులు కుతుబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు. బాలాజీనగర్‌లో మైనారిటీ నాయకులు ఎండి.సిరాజ్ ప్రజాప్రతినిధులు, నాయకులను ఆహ్వానించి రంజాన్ ప్రత్యేక వంటకమైన షీర్‌ఖుర్మాను తినిపించారు. సీఐ అశోక్‌రెడ్డి, డీఐ జంగయ్యలు వచ్చి ముస్లీంలను కలిసి శుభాకాంక్షలు తెలుపగా సిరాజ్ వారిని సన్మానించారు.



ఘట్‌కేసర్‌లో రంజాన్ సందర్భంగా బాలాజీనగర్‌లో ముస్లీం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సీఐ అశోక్‌రెడ్డి, డీఐ జంగయ్యలను సన్మానిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, సొసైటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మైనారిటీ నాయకులు సిరాజ్ తదితరులు

# శామీర్‌పేట ఉమ్మడి మండలంలో రంజాన్ పండుగ



రంజాన్ పండుగ సందర్భంగ ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు

**శామీర్‌పేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త** పవిత్ర రంజాన్ పండుగను ముస్లీం సోదరులు శనివారం ఘనంగ జరుపుకున్నారు. శనివారం ఉదయం శామీర్‌పేట ఉమ్మడి మండలంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని ఈద్గాల వద్ద ముస్లీం సోదరులు ప్రార్థనలు చేసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ ఉపవాసాలు ముగించుకుని రంజాన్ పండుగను ముస్లీం సోదరులు సంతోషంతో ఘనంగ జరుపుకున్నారు. శామీర్‌పేటలోని ఈద్గా వద్ద ముస్లీం సోదరులు ప్రార్థనలు నిర్వహించుకుని ఆ తరువాత పరస్పరం ఒకరినొకరు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లీం సోదరులు ఉన్న ఈద్గాల వద్దకు హిందువులు పలువురు నాయకులు వెళ్లి వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపటం జరిగింది. ఆ తరువాత శామీర్‌పేటలోని మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు, జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ చైర్మన్ ఎండి ముజీబ్ నివాసంలో రంజాన్ పండుగ సందర్భంగ విందు కార్యక్రమాన్ని పలువురు నేతలకు ఇచ్చారు. ఈ సందర్భంగ టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్(జంగయ్యయాదవ్), టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్, పలువురు నాయకులు పాల్గొని ఎండి ముజీబ్‌కు, వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ సందర్భంగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ తరువాత ఎండి ముజీబ్ ఇచ్చిన విందులో ఆ నాయకులతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.మహేందర్‌రెడ్డి, ఎం.మహేందర్‌యాదవ్, మహేశ్ గౌడ్, పోచయ్య, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, ఎంసిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, ఎంసిపల్లి వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, ఆనంద్, అంజనేయులు, రాజు, బిక్షపతి, యాదగిరి, వాసురెడ్డి, మహేశ్, బాల్‌రాజ్‌గౌడ్, పలువురు నాయకులు పాల్గొన్నారు. అదే విధంగ శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, బిఆర్ఎస్ నాయకులు దాసరి బాబు, పలువురు నాయకులు పాల్గొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శామీర్‌పేట ఈద్గాదగ్గర ముస్లీం సోదరులకు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, మండల నాయకులు దాసరి బాబు, వంగ నర్సింహ్మారెడ్డి, వంగ వెంకట్‌రెడ్డి, సొసైటీ డైరక్టర్ వంగ భూమిరెడ్డి, డి.నవీన్, విష్ణు, పలువురు పాల్గొని ముస్లీం నాయకులు ఎండి మతిన్, ఎండి అప్జల్‌ఖాన్, నజామ్, ముజీబ్, పలువురు నాయకులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



శామీర్‌పేటలోని జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ అధ్యక్షులు, మండల పరిషత్‌కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఎండి ముజీబ్ రంజాన్ సందర్భంగా ఇచ్చిన విందులో పాల్గొన్న టిపిసిసి కాంగ్రెస్ నేతలు, డిసిసి అధ్యక్షులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, పలువురు బిఆర్ఎస్ నాయకులు



ఈద్గా వద్ద జరిగిన ప్రార్థన తరువాత ముస్లీంలకు శుభాకాంక్షలు తెలుపుతున్న పలువురు నాయకులు

## తలారం మాజీ సర్పంచ్ పట్లోళ్ల పార్వతమ్మ మృతి

### -కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి సబితారెడ్డి



చేవెళ్లలోని ఆసుపత్రిలో పార్వతమ్మ మృతదేహంను పరిశీలిస్తున్న మంత్రి సబితారెడ్డి

**చేవెళ్ల, ఏప్రిల్ 22, ప్రభాతవార్త**

తలారం మాజీ సర్పంచ్ పట్లోళ్ల పార్వతమ్మ అనారోగ్యంతో శనివారం మృతి చేందారు. అనారోగ్యంతో గత వారం రోజులుగా చేవెళ్ల మండల కేంద్రంలోని డాక్టర్ పట్నం మహేందర్‌రడ్డి అసుపత్రిలో చికిత్స పోదుతూ మృతి చేందారు. విషయం తెలుసుకున్న వెంటనే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితారడ్డి మృత దేహంను పరశిలించి, కుటంబసభ్యులను ఓదార్చారు. రంగారెడ్డి జిల్లా డిసిఎంస్ చైర్మన్ పి.క్రిష్ణారెడ్డి తల్లి పార్వతమ్మ మృతి చేందిన విషయం తెలుకుని మంత్రి సబితారెడ్డి, ఏమ్మేల్యే కాలే యాదయ్యలు అసుపత్రికి వెళ్లి పరామర్శించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

**కీసర,ఏప్రిల్22,ప్రభాతవార్తః**

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంగా నిలుస్తుందని,అన్ని వర్గాల ఆర్థిక భరోసాను కల్పిస్తుందని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు.శనివారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డుకు చెందిన సునీతకు సీఎం రిలీఫ్ ఫండ్ 2లక్షల రూపాయల ఎల్‌ఓసి చెక్కును అందించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. కార్పొరేట్ స్ధాయి వైద్యం అందని పేద ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు.ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ వసుపతి రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదువుకోవాలి



**తలకొండపల్లి ఏప్రిల్22,ప్రభాతవార్త :** విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సర్పంచ్ పెరుమాండ్ల లలిత జ్యోతయ్య పేర్కొన్నారు.ఆదివారం వి-టిజిసెట్ విద్యార్థులకు గురుకులకు ఎంట్రన్స్ పరీక్షలు ఉన్నాయని తెలుసుకుని స్వేరోసర్కిల్‌లో ఉన్న 50మంది విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నులు ,పెన్సిల్‌లను సర్పంచ్ లలిత జ్యోతయ్య అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు మంచిగా చదివి పరీక్షలు చక్కగా రాయాలని పేర్కొన్నారు.సర్కిల్ నడిపిస్తున్న పెరుమాండ్ల సురేష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఈశ్వర్ పెంటయ్య,జంగయ్య,శ్రీశైలం,మహేష్,గిరి,పాల్గొన్నారు.

## జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టుకు బియ్యం,పప్పు అందజేత



ప్రియా రమేష్‌నాయక్‌ను అభినందించి శాలువాతో సత్కరిస్తున్న దృశ్యం

**కడ్తాల్,ఏప్రిల్ 22 ప్రభాతవార్త :**

మండలంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు విశేష సేవలందిస్తుంది. ఈ సమాజంలో తమకు ఎవరూ లేరు అనుకుంటున్న నిరుత్సాహులకు తానున్నానని భరోసానిస్తుంది. గుడి, బడి నుండి మొదలుకొని చావు బ్రతుకుల వరకు అన్ని తానై చూసుకుంటుంది. శ్రీరాముడికి ఉడత సాయంలాగా విశేష సేవలందిస్తున్న జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టుకు తాను కూడా ఉడత భక్తిగా సహాయపడాలని ఒక లక్ష 11 వేల రూపాయలతో 20 క్వింటాళ్ల బియ్యం, 2 క్వింటాళ్ల పప్పు ధాన్యాలను సలార్‌పూర్ ఎంపిటిసి ప్రియా రమేష్‌నాయక్ ట్రస్టు చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్‌కు అందించారు. ఈసందర్భంగా ట్రస్టు చైర్మన్, జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ మాట్లాడుతూ సమాజంలో బడుగు, బలహీన వర్గాలకు తన ట్రస్టు ద్వారా అందుతున్న సేవలను గుర్తించి తన ట్రస్టుకి 20 క్వింటాళ్ల బియ్యం, 2 క్వింటాళ్ల పప్పును పంపిణీ చేసిన సాలార్పూర్ ఎంపిటిసి ప్రియా రమేష్ నాయక్‌ను అభినందించి శాలువా కప్పి సన్మానించారు. తాను చేస్తున్న సేవలో తను కూడా భాగస్వామ్యం అవుతున్నందుకు వారిని అభినందించారు. సమాజంలో మనం ఎదిగేకొద్ది ఇతరులకు ఏదో ఒక సేవ రూపంలో సహయపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, ఎంపిటిసి లచ్చిరాంనాయక్, బండి మంజుల చంద్రమౌళి, సర్పంచ్ సులోచన సాయిలు, డైరెక్టర్ సేవ్యనాయక్, ఉపసర్పంచ్ శారద పాండు, మాజీ ఎంపిటిసి సాయిలు, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య,వార్డు సభ్యులు సౌజన్య, రాజునాయక్, భీమన్, నాయకులు కుమార్, జైపాల్, దాస్య, జంగయ్య, శ్రీను, సేవ్య, భాస్కర్, శ్రీధర్, రమేష్‌పాండు, టికిలాల్, భూమయ్య, శ్రీను, రాజా పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కొడంగల్,ఏప్రిల్ 22ప్రభాతవార్త :** పేదల పెన్నిదిగా పేరుగాంచి రెండవ తిరుపతిగా వెలుగొందుతు కొడంగల్ పట్టణంలో కొలువై న శ్రీమహాలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారి ఉత్సవమూర్తులకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం వేళల్లో సుప్రభాత సేవతో మొదలుకొని స్వామివారికి విశేష అలంకరణలతో అభిషేక పూజలు నిర్వహించి మంగళహారతులు సమర్పించారు.అనంతరం భక్తుల కు తీర్థప్రసాదాలను అందించారు.శనివారం స్వామివారి ప్రత్యేక పూజలకు కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకోవడంతో స్వామి వారి ఆలయ ప్రాంగణం గోవిందనామాలతో మారుమ్రోగింది.



స్వామి వారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు



రంజాన్ సర్వదినంను పురస్కరించుకుని శనివారం మాల్కాపూర్ ఈద్గావద్ద ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసిన అనంతరం ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న మల్కాపూర్ ఎంపిటిసి బక్కరెడ్డి రవీందర్‌రెడ్డి,ముస్లిం సోదరులు మోసీన్, సయ్యద్ ఉమర్ తదితరులు (చేవెళ్ల - ప్రభాతవార్త)



నందిగామలో ముస్లిం సోరుదలకు ఈద్ ముబారాక్ తెలుపుతున్న నాయకులు



ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలియజేస్తున్న మండల ప్రజాప్రతినిధులు, నాయకులు



రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి



ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు



శంషాబాద్‌లో జరిగిన రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు



నందివనపర్తిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు



నజ్దిక్ సింగారంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

# ఘనంగా రంజాన్ వేడుకలు

**నందిగామ మండలంలో**

**నందిగామ ఏప్రిల్22,ప్రభాతవార్త :** మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన రంజాన్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని అల్లా దీవెనలు అందరిపై ఉండాలని జడ్పిటిసి వైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.శనివారం రంజాన్ వేడుకల సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ....రంజాన్ పవిత్ర మాసం శాంతికి సందేశమన్నారు.రంజాన్ పవిత్ర దినం హిందు ముస్లింసోదరుల మధ్య ఐక్యతకు,స్నేహపూర్వక వాతావరణానికి నాంది పలుకుతుందన్నారు.ఈ వేడుకల్లో ఉప సర్పంచ్ మెక్కోండ కుమార్ గౌడ్,బిఆర్ఎస్ నేత చింతోటి కృష్ణ వార్డు మెంబర్ .శ్రీనివాస్ రెడ్డి,నెరేళ్ల బాల్ రెడ్డి,జాంగారి రాములు,ముస్లిం సోదరులు ఎండి ఖాదర్,రియాజ్,ఎండి సలాం,షంషోర్దున్,ఖాజ పాష,ఇసాక్,పాల్గొన్నారు.

**ముస్లిం సోదరులను కలిసిన కాంగ్రెస్ నాయకులు**

పవిత్ర రంజాన్ పర్వదిన వేడుకలను మండల ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.నందిగామలో కాంగ్రెస్ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,దేపల్లే కుమార్ గౌడ్, చంద్రాపాల్ రెడ్డిలు ముస్లిం సోదరులను కలిసి ఈద్ ముబారాక్ తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి.శ్రీశైలం,తడకల జంగయ్య,పిట్టెల రాములు, నోక్యా ,చెన్నగల యాదగిరి ,తదితరులు పాల్గొన్నారు.

**కడ్తాల్ మండలంలో**

**కడ్తాల్,ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** రంజాన్ పండగ పర్వదినం సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలోని ఈద్గాకు వెళ్లి పవిత్రమైన రంజాన్ పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు కలిసి ఈ పర్వదినాన్ని ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని ముస్లిం సోదరులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి దశరథ్‌నాయక్, ఎంపిపి కమ్లిమోత్యానాయక్, పిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్,వైస్ ఎంపిపి ఆనంద్,సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, ఎంపిటిసి సభ్యులు లచ్చిరాంనాయక్, గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జాంగిర్‌బాబా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్, నాయకులు బిక్యనాయక్, బిచ్చనాయక్, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

**షాబాద్ మండలంలో..**

**షాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** హిందూ, ముస్లింలు సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్ అన్నారు. శనివారం రంజాన్ పండుగ సందర్భంగా షాబాద్ ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలింగనం చేసుకుని ఒకరికి ఒకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... రంజాన్ పవిత్ర మాసంలో జరిగే ఇఫ్తార్ విందులు హిందు, ముస్లింల ఐక్యతను చాటుతాయన్నారు. హిందూ, ముస్లింలు సోదరభావంతో పండుగలు జరుపుకోవాలని సూచించారు. నెల రోజుల పాటు ఎంతో పవిత్రంగా చేసిన ఉపవాస దీక్షల చివరి రోజు ముస్లింలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. మండలంలోని షాబాద్, బోడంపహాడ్, చందన్‌వెల్లి, తాళ్లపల్లి, నాగర్‌గూడ, పోతుగల్, హైతాబాద్, తిర్మలాపూర్, ఏట్ల ఎర్రవల్లి, సోలిపేట్, బొబ్బిలిగామ, మన్మర్రి, అంతారం, కేసారం, సర్దార్‌నగర్ తదితర గ్రామాల్లో ముస్లింలు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎం.ఏ మతీన్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఇమ్రాన్, ఏఎంసీ మాజీ చైర్మెన్ శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, ఆశోక్,నాయకులు ఖుద్దూస్, విశ్వం, శేఖర్, కృష్ణ, గౌరీశ్వర్, ముక్రంఖాన్, జంగయ్య తదితరులు ఉన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో**

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 22,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగ జరుపుకున్నారు. గత నెల రోజులు ఉపవాస దీక్షలు చేసి భక్తి శ్రద్ధలతో పండుగను జరుపుకున్నారు. హిందు ముస్లింలు ఒకరికి ఒకరు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుని ఆలింగనం చేసుకున్నారు. గ్రామాల్లోని, ఈద్గా, మజీద్‌లలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**శంషాబాద్ మండలంలో :**

**శంషాబాద్ ఏప్రిల్22,ప్రభాతవార్త :** శంషాబాద్ పురపాలక సంఘం మండల పరిధిలో రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.పట్టణంలోని ఈద్గా వద్ద మైనార్టీలో శనివారం సామూహిక ప్రార్థనలు చేశారు.ప్రార్థనల అనంతరం హిందూ ముస్లింల కలసుకొని అలై బలై తీసుకుంటూ ఒకరికోకరు రంజాన్ శుభాకాంక్షలు తెలిప్పుకున్నారు.మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్,మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా,కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్,పార్టీ నాయకులు తోకల మురళీకృష్ణ,పోతుగంటి దయానంద్,దేవరంపల్లి బుచ్చిరెడ్డి,వీరమల్ల హనుమంతు ,విట్టల్ నాథ్ గౌడ్,తదితరులు జహంగీర్ ఖాన్ బాబా రఫీయుద్దీన్ ఖాద్రి,ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

**యాచారంలో మండలంలో....**

**యాచారం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పర్వదినం పురస్కరించుకుని మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ముస్లిం, మైనార్టీలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఉత్సాహంగా గడిపారు. మండల పరిధిలోని నందివనపర్తి, నజ్దిక్ సింగారం, కుర్మిద్ద, తాడిపర్తి, మాల్, కొత్తపల్లి, యాచారం, గునగల్, నల్లవెల్లి, చింతపట్ల, మంతన్‌గౌరెల్లి గ్రామాల్లో ముస్లిం మైనార్టీలు భక్తిశ్రద్దలతలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఘనంగా పర్వదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తినుబండారాలు పంపిణీ చేశారు.

**నజ్దిద్ సింగారంలో :** మండల పరిధిలోని నజ్దిక్ సింగారం గ్రామంలో ముస్లిం మైనార్టీ యూత్ అధ్యక్షుడు ఎండి జావీద్ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టి సామూహికంగా సహపంక్తి భోజనాలు చేశారు. సకల జనులు సంతోషంగా ఉండాలని అల్లాను కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ జావిద్, వైస్ ప్రెసిడెంట్ ముజామ్మిల్, ఎండి హమీద్, జాలిల్ హసీద్, ఎండి బురాన్ బాబా షరీఫ్, జహీర్, ఎండి హాజీ, సల్మాన్ అహ్మద్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివి



-ఇంద్రారెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే



మండల చౌరస్తాలో ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిచిన మంత్రి సబిత ఇంద్రారెడ్డి,నాయకులు

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** మాజీ మంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. స్వర్గీయ ఇంద్రారెడ్డి 23వ వర్ధంతిని పురస్కరించుకుని శంకర్‌పల్లిలోని ప్రధాన చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... స్వర్గీయ ఇంద్రారెడ్డి హయంలో జిల్లాలోని గ్రామాలన్ని అభివృద్దికి నోచుకున్నాయన్నారు. అనంతరం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో యువనాయకుడు కౌశిక్‌రెడ్డి, ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్, వైస్ చైర్మెన్ వెంకట్‌రాంరెడ్డి, శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాపారావు, స్థానిక పీఏసీఎస్ చైర్మెన్ శశిధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీధర్, ఉపసర్పంచ్ సాత ప్రవీణ్‌కుమార్, మండల, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్, వాసుదేవ్‌కన్నా, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు పాండు రంగారెడ్డి, నాయకులు జి.గోవర్ధన్‌రెడ్డి, జూలకంటి రాంరెడ్డి, కౌన్సిలర్లు చంద్రమౌళి, శ్రీనాథ్‌గౌడ్, పార్శి బాలకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అప్పిరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, నాయకులు భరత్‌రెడ్డి, రఘునందన్‌రెడ్డి, శ్రీనివాస్, రాజేష్‌గౌడ్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు. మండలంలోని మీర్జాగూడ అనుబంద గ్రామమైన ఇంద్రారెడ్డినగర్‌లో రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, మీర్జాగూడ సర్పంచ్ గౌండ్ల రవీందర్‌గౌడ్ స్వర్గీయ ఇంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో శంకర్‌పల్లి ఏఎంసీ వైస్ చైర్మెన్ కురుమ వెంకటేష్, ఉపసర్పంచ్ శాంతికిషన్‌సింగ్, వార్డు సభ్యులు, నాయకులు ఉన్నారు.

**మొయినాబాద్ మండలంలో...**

**మొయినాబాద్, ఏప్రీల్ 22, ప్రభాతవార్త :** స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గానికి చేసిన సేవలు మరువలేనివన్నారు, పట్లోళ్ల కుటుంబం చేవెళ్ల గడ్డకు రుణపడి ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, అన్నారు, శనివారం మొయినాబాద్ మండల చౌరస్తాలో ఉన్న మాజి హోంమంత్రి స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి, వర్దంతి నిర్వహించి ఘణంగా నివాళ్ళు అర్పించారు, ఈ కార్యాక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గోన్న విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి, పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ చేవెళ్ల గడ్డకు స్వర్గీయ ఇంద్రారెడ్డి, చేసిన సేవలు నేటికి చేవెళ్ల ప్రజలు మరువలేకుండా గుండెల్లో పెట్టుకున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ గునుగూర్తి నక్షత్రం జేవంత్, జెడ్పిటీసి కాలే శ్రీకాంత్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, తధితరులు నివాళ్ళు అర్పించారు, ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కోట్ల నర్రోత్తం రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, మండల బీఆర్ఎస్ ఉపాధ్యాక్షులు, గునుగూర్తి జేవంత్, సర్దానగర్ మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ రహుఫ్, మాజి సర్దానగర్ మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ దప్పు రాజు, భాస్కరచారి, రవిందర్ రెడ్డి, సురెందర్ గౌడ్, షేక్ మహముద్, నర్సింహరెడ్డి, మండల బీఆర్ఎస్ నాయకులు, ఇంద్రారెడ్డి, అభిమానులు పాల్గోన్నారు,

## చేవెళ్ల బిజెపి బహిరంగ సభను విజయవంతం చేయండి

### -బుక్క వేణుగోపాల్

**శంషాబాద్ ఏప్రిల్22,ప్రభాతవార్త :**

ఆదివారం మధ్యాహ్నం చేవెళ్ల మండల కేంద్రంలో జరిగే బిజెపి బహిరంగ సభను విజయయంతం చేయాలని బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకుడు బుక్క వేణుగోపాల్ పిలుపునిచ్చారు.కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా,కేంద్ర పర్యటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి,తెలంగాణ బిజెపి ఇంచార్జ్ తరుణ్ చుక్ ,ఓబిసి సెల్ జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్,బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ ,పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ తదితరులు పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేయాలని సూచించారు.చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని బుక్క వేణుగోపాల్ కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**యాచారం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త**

మండలంలోని యాచారం ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు, విద్యుత్ తీగలకు తగలే చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు యాచారం ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలోని ఫ్యాక్ట్రీలు, రైస్ మిల్లులకు, నక్కగుట్ట తండా గ్రామం, కళాశాలలు, పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సందీప్ శుక్రవార ం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు విషయాన్ని గుర్తించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## నాణ్యమైన ఆహారం అందించాలి

### -వసతులు కల్పించాలి..పిల్లలకు చికిత్స

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**

పిల్లల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకూడదని ఎంపిపి వై.సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం ఆయన పిల్లలతో మాట్లాడారు. హాస్టల్‌లో పిల్లలకు అనారోగ్య సమస్యలు వస్తున్నా న్నయని తెలుసుకొని ఎంపిపి ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రి వైద్యులను తన వెంట తీసుకువచ్చి పిల్లలతో మాట్లాడి సమస్య తెలుసుకున్నారు. వైద్యులు పిల్లలకు పరీక్షణ జరిపి అవసరమైన చికిత్స అందించారు. విద్యార్థులకు ఇక్కడ తగిన పోషకాహారం లేక, నాణ్యత లోపించి అనారోగ్యానికి గురవుతున్నారని గుర్తించారు. ప్రభుత్వ హస్టల్‌లో ఉంటూ చదువుకునే విద్యార్థుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకూడదని వారికి అవసరమైన సౌకర్యాలు కలి ్పంచాలని ఎంపిపి పేర్కొన్నారు. మంత్రి మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్‌లు స్పందించి విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపిపి సుదర్శన్‌రెడ్డి కోరారు.



ఎదులాబాద్‌లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో పిల్లలతో మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, వైద్యులు

## పోచారం అవుశాపూర్‌లో భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** రంజాన్ పర్వదినం సందర్భంగా పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలో ముస్లీం సోదరులను బీఆర్ఎస్ నాయకులు శనివారం కలిసి పండుగ శుభాకాంక్షాలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, కౌన్సిలర్ సుర్వీ రవీందర్‌లు కో ఆప్షన్ సభ్యులు ఎండి. అక్రం అలీ తదితరులు ముస్లీం సోదరులను కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఘట్‌కేసర్ మండలంలోని అవుశాపూర్ గ్రామంలో ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మతంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి మిఠాయిలు పంచి పండుగ చేసుకుంటారని అన్నారు. హిందూ ముస్లీంల మధ్యన ఉన్న సోదర భావాన్ని పెంపోందించే విధంగా రంజాన్ పండుగ ప్రతి ఒక్క ముస్లీం కుటుంబంలో ఆనందాన్ని తీసుకొస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు సర్పంచ్ ఏనుగు కావేరి, స్థానిక నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, వార్డు సభ్యులు రవినాయక్, రాజశేఖర్ రెడ్డి, సంతోశ్ రెడ్డి పాల్గొన్నారు.



పోచారం మున్సిపల్ నారపల్లిలో ముస్లీం సోదరులను కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షాలు తెలిపిన చైర్మన్ బి. కొండల్ రెడ్డి



అవుశాపూర్‌లో ముస్లీం సోదరులతో కలిసి రంజాన్ పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి

## భూవివాదంలో పెద్దుతుప్పర సర్పంచ్ వెంకటయ్యతో పాటు తొమ్మదిపై కేసు నమోదు

**శంషాబాద్ ఏప్రిల్22,ప్రభాతవార్త :** శంషాబాద్ మండలంలోని పెద్దుతుప్పర గ్రామంలో భూవివాదంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శంషాబాద్ రూరల్ పోలీసులు ఆ గ్రామ సర్పంచ్ ,శంషాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు చిటికెల వెంకటయ్యతో పాటు మరో తొమ్మిది మందిపై కేసు నమోదు చేశారు.గ్రామంలోని సర్వే నెంబర్ 185లో ఉన్న 33 గుంటల భూమి విషయమై గ్రామంలోని ఓ కుటుంబానికి గ్రామపంచాయతీకి మధ్యన గత కొంతకాలంగా వివాదం జరుగుతున్నది.ప్రైవెట్ భూములు అనేక సంవత్సరాల క్రితం ప్రభుత్వ పాఠశాల భవనం నిర్మించి ఉండడంతో ఈ వివాదానికి నాంది పలికింది.ఈ స్థలాన్ని పాఠశాల భవనానికి విరాళంగా అందజేయడంతో దాదాపు 50 సంవత్సరాల క్రితం అక్కడ ప్రభుత్వ పాఠశాల భవనాన్ని నిర్మించాలని సర్పంచ్ చిటికెల వెంకటయ్య పలువురు గ్రామస్తులు పేర్కొంటున్నారు.కాగా ఈ స్థలం తమ పూర్వీకుల నుండి తమకు సంక్రమించిందని మడిగల నందకిషోర్ అతని సోదరుడు పేర్కొంటున్నారు.ఈ భూమి రికార్డు ప్రకారం తమదనేని గతంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఆ స్థలానికి బదులుగా మరోచోట స్థలాన్ని కేటాయించారని అప్పట్లో సర్పంచ్‌గా ఉన్న వెంకటయ్య ఆస్థలంలో పాఠశాల భవనాన్ని నిర్మించి ఈ స్థలాన్ని కూడా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.కోర్టు తీర్పు కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ స్థలం చెందుతుందని స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించడానికి ప్రయత్నించగా సర్పంచ్ అతన్ని అనుచరులు అడ్డుకున్నారు.దీనితో రంగ ప్రవేశం చేసిన పోలీసులు గ్రామ సర్పంచ్‌ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించా రు.చిటికెల వెంకటయ్యతో పాటు మరో తొమ్మిది మందిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోద చేసినట్లు శంషాబాద్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ కుమార్ తెలిపారు.

